క్లుప్తంగా

కుట్టు శిక్షణ ప్రారంభం



కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేతనకొండలోని గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. అమెరికా నుంచి వచ్చిన బ్రదర్ నాథన్, లిండ్సేలు శిక్షణ శిబిరం ప్రారంభించారు. మహిళల స్వయం ఉపాధికోసం చేతివృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణ ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ మోగులూరి ఎలీషా తెలిపారు. మూడు నెలల శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు ఆర్థిక సాయంతో కుట్టు మిషన్లు పంపిణీ చేస్తామని బ్రదర్ నాథన్ తెలిపారు. సంస్థ కార్యదర్శి సుమలత పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడి ప్రతిమ ఊరేగింపు



నూజివీడు: త్రైత సిద్ధాంతం, ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని వేంకటేశ్వరస్వామి కోవెల వద్ద కొలువు తీర్చిన శ్రీ కృష్ణుని జన్మాష్టమి వేడుకలు తొమ్మిదిరోజుల పాటు కొనసాగి శుక్రవారంతో ముగిశాయి. పట్టణంలోని ప్రధాన వీధుల్లో శ్రీకృష్ణుని ప్రతిమ శోభాయాత్రను నిర్వహించారు. భక్తుల కోలాటాలు, నృత్యాలతో, సన్నాయి మేళాలతో, భగవద్గీత శ్లోక నినాదాలతో వైభవంగా ఊరేగింపు కొనసాగింది. త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి, ఇందూ జ్ఞాన వేదిక నూజివీడు కమిటీ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, సభ్యులు అంజి బాబు, రవి, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి

జి.కొండూరు: రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గుచూపడం వల్లన అధిక దిగుబడులను సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మాధవీలత అన్నారు. మండల పరిధి కుంటముక్కల గ్రామంలో వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వరి పైరులో చేపట్టాల్సిన సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. తిరువూరు వ్యవసాయ డివిజన్ ఏడీఏ కెనడీ, ఏఓ రాంకుమార్ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అడవినెక్కలం సర్పంచ్



నూజివీడు(ఆగిరిపల్లి): మండలంలోని అడవినెక్కలం గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వేము రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పంచాయతీ సెక్రటరీ మల్లెల శ్రీనివాస్ సర్పంచ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు, మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కిరణ్, గోళ్ల ఇస్సాకు, లింగమనేని శివరామకృష్ణ, మాదాల రవీంద్ర, శ్రీను, నెక్కలం గొల్లగూడెం సర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

ఓజోన్‌ను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత



నూజివీడు: సూర్యుని నుంచి వెలువడే అతినీల లోహిత కిరణాలను భూమిపై పడకుండా కాపాడుతున్న ఓజోన్ పొరను కాపాడుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతని జెడ్పీ బాలికల హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం వీణారాణి అన్నారు. ఈ నెల 16న ఓజోన్ డేను పురస్కరించుకుని పాఠశాలలో ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ కాకిలేటి శ్యామ్‌బాబు నేతృత్వంలో శుక్రవారం విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. మొదటి మూడు స్థానా ల్లో నిలిచిన విద్యార్థినులు కవిత, డయానా, కావ్యకు బహుమతులు అందజేశారు.

ఆర్థిక సాయం

ముసునూరు: అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి సొసైటీ సభ్యులు మృతి చెందితే తమ సహకార సంఘం తక్షణ సాయంతో ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందని చింతలవల్లి వ్యవసాయ సొసైటీ అధ్యక్షుడు వెంకటేశ్వరరరావు అన్నారు. ఇటీవల మృతి చెందిన సంఘ సభ్యుడు చెందిన చిమట నాగేశ్వరరావు కుటుంబానికి సహకార సంఘం , కేడీసీసీ బ్యాంకు తరఫున రూ.10,000 అంతిమ సంస్కారాల కోసం తక్షణ ఆర్థిక సహాయాన్ని శుక్రవారం భార్య కనకమ్మకు అందజేశారు. సర్పంచ్ పిల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

నాగులూరు అభివృద్ధికి రూ.10.45 కోట్లు

ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్



నాగులూరులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్

రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలం నాగులూరు గ్రామ సచివాలయం పరిధిలో గడచిన నాలుగేళ్లలో సీఎం జగనన్న పాలనలో అభివృద్ధికి రూ. 10,45,10,000ను మంజూరు చేశామని, పేదల సంక్షేమానికి రూ.19,68,51,999ను చెల్లించినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. నాగులూరు గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్‌సెంటర్, సిమెంట్ రహదారులు, డ్రైయినేజీలు, విద్యుత్‌సబ్‌స్టేషన్, సాయన్నపాలెం–తాడిగూడెం రహదారి అభివృద్ధికి, నాడు–నేడు కింద జెడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి తదితర పనులకు రూ. 10.45కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు ఇస్తామన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం పూర్తి కాగానే వచ్చే రూ. 20లక్షల నిధులతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మైలవరం మార్కెట్‌యార్డు చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు విజయ భాస్కరరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బలగాని తిరుపతిరావు, మండల సచివాలయాల కన్వీనర్ భరత్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, రెడ్డిగూడెం సొసైటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ చాట్ల రాబర్టు, నాగులూరు సర్పంచ్ ఎం.నాగబాబు, ఎంపీటీసీ సభ్యులు వర ప్రసాద్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఓబులాపురం సర్పంచ్ అప్పిరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

రెడ్డిగూడెం: రూపాయి ఖర్చు లేకుండా మెరుగైన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్య అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. రెడ్డిగూడెం మండలంలోని కూనపరాజుపర్వ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 75 ఏళ్ల చరిత్రలో ఏపీలో తొలిసారిగా ఒకే రోజు ఐదు మెడికల్‌కాలేజీలను ప్రారంభిస్తున్నారని వెల్లడించారు. సీఎం జగనన్న నాయకత్వ సమర్థతకు ఇది నిదర్శనమన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష స్వేను ప్రకడ్బందిగా పూర్తి చేయాలన్నారు.



కూనపరాజుపర్వలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత

ఈనెల 30 నిర్వహించనున్న మెడికల్ క్యాంపులలో వైద్య చికిత్సలు చేసి, మందులను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు.

‘జగనన్న ఆరోగ్య సురక్ష’ను సద్వినియోగం చేసుకోండి



తిరువూరు మండలం కాకర్లలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

ఎమ్మెల్యే రక్షణనిధి

తిరువూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి సూచించారు. శుక్రవారం ఈ కార్యక్రమంపై తిరువూరు మండలం కాకర్లలో అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ ఫిజీషియన్, గ్రామ గ్రామాన వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలతో ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందిని భర్తీ చేసి 24 గంటలూ వైద్యసేవలందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ రాధారుక్మిణి, జెడ్పీటీసీ సభ్యులు రామచంద్రారెడ్డి, లోకేశ్వరరెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు భారతి, వనజాక్షి, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు నవీన్, సీతారామయ్య పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యం

జి.కొండూరు: పేదలకు ఇంటి వద్దకే వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. మండలంలోని కవులూరు సచివాలయం–2 పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యుడు మందా జక్రధరరావుతో కలిసి ఎంపీపీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకల్యాణి ఆధ్వర్యంలో వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు చికిత్స అవసరమైన వారికి చికిత్స అందించడం, ఉచితంగా మందులను పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టారు.

జగనన్న ఆరోగ్య సురక్ష రోగులకు వరం

చాట్రాయి: పేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పీహెచ్‌సీ వైద్యాధికారి విజయలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై పీహెచ్‌సీ సిబ్బంది, ఆశాలు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, ఈఓపీఆర్డీ మురళీకృష్ణ, సూపరింటెండెంట్ మురళీమోహనరావు, ఎంఈఓ బ్రహ్మచారి, చనుబండ, జనార్దనవరం పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై అవగాహన

తిరువూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ తిరువూరు నగరపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. వైద్యారోగ్య శాఖ ద్వారా పేదలకు అందుతున్న వైద్యసేవలను నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి వివరించారు. వైస్ చైర్‌పర్సన్లు విజయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే లక్ష్యం

గంపలగూడెం: ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీడీఓ వై పిచ్చిరెడ్డి తెలిపారు. గంపలగూడెంలో ఆరోగ్యసురక్ష క్యాంపెయిన్ను శుక్రవారం ఆయన సచివాలయం వద్ద ప్రారంభించారు. సర్పంచ్ పుల్లమ్మ, వైద్యాధికారి శృతి, పంచాయతీ ఈఓ శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరసింహారావు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ ఆరోగ్యం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ ఆరోగ్యం వెల్లివిరియనుందని ఎంపీపీ పాలడుగు జోత్స్న అన్నారు. గుంటుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావుతో కలసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. మెడికల్ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, సర్పంచ్ భుక్యా కవిత, కార్యదర్శి మునేశ్వరరావు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలో యూపీహెచ్‌సీ వైద్యులు మణిబాబు, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సచివాలయ కో–ఆర్డినేటర్ లంకే అంకమోహనరావు జగనన్న ఆరోగ్య సురక్షపై ర్యాలీ నిర్వహించారు.

ముసునూరులో..

ముసునూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలుకు మండల వ్యాప్తంగా గ్రామస్థాయి సర్వేలు, క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ జి.రాణి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ ఆర్.కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ రాజానాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఎం.నాగవల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రాజగోపాలస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

రెడ్డిగూడెం: రెడ్డిగూడెంలో వేంచేసియున్న రాజగోపాలస్వామిని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానంలో ప్రతి శుక్రవారం అన్నసమారాధన నిర్వహించాలని భక్తులు సంకల్పించారు. అన్న సంతర్పణ కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యుడు పాలంకి విజయభాస్కరరెడ్డి, ఆయన సతీమణి కల్యాణి వితరణగావించారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

ఏ.కొండూరు: ఏ.కొండూరులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను శనివారం తిరువూరు ఎమ్మెల్యే కే రక్షణనిధి ప్రారంభిస్తారని ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

‘జగనన్న పాలవెల్లువ’తో మహిళలకు భరోసా

జి.కొండూరు: మహిళలకు అదనపు ఆర్థిక భరోసా కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని చేపట్టిందని పశు సంవర్ధకశాఖ నందిగామ డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ కె వెంకటేశ్వరరావు అన్నారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని కట్టుబడిపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ దొంతాల సత్యవతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన్న పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటైన పాల సొసైటీలకు పాలను ఉత్పత్తి చేయడం వల్లన కలిగే ప్రయోజనాలపై మహిళలకు అధికారులు అవగాహన కల్పించారు. పాడి పశువులను కొనుగోలు చేసేందుకు రుణాలు కావాల్సిన మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో కవులూరు పీఏసీఎస్ చైర్మెన్ ఓంకార్‌బాబు పాల్గొన్నారు.

మస్టర్‌లో కూలీల సంతకాలు తప్పనిసరి

ముసునూరు: ఉపాధి హామీ కూలీలందరూ మస్టర్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకాలు చేయాలని ఏపీఓ టి.రోజీలీల సూచించారు. శుక్రవారం ఆమె గోపవరం, కొర్లగుంట, యల్లాపురంలో నిర్వహిస్తున్న జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, మేట్లు, కూలీల హాజరును తనిఖీ చేశారు. కొర్లగుంట, యల్లాపురంలో నిర్వహిస్తున్న పనులను పరిశీలించారు. గోపవరంలో ఎవెన్యూ ప్లాంటేషన్‌లో చనిపోయిన మొక్కల స్థానంలో మళ్లీ మొక్కలు నాటి, పాదులు చేసే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్ రిజిస్టర్లో కొట్టివేతలు లేకుండా కూలీలతో సంతకాలు చేయించాలని ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమాల్లో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు జలగం శేషులు పాల్గొన్నారు.

32 మందికి నూతన పింఛన్ల పంపిణీ



జి.కొండూరు: మండలంలోని కుంటముక్కల సచివాలయం పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు సర్పంచ్ కుమారి కెనడీ శుక్రవారం అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ కుంటముక్కల సచివాలయ పరిధిలో 570 మంది లబ్ధిదారులకు రూ.15,67,500 ప్రతి నెలా పింఛన్ రూపంలో అందజేస్తున్నట్లు చెప్పారు.

సంక్షిప్త వార్తలు

మట్టి వినాయక ప్రతిమలు వినియోగించండి

మైలవరం: మట్టి వినాయక ప్రతిమలు వినియోగించి, పర్యావరణాన్ని కాపాడుకుందామని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్టు అధ్యక్షురాలు కోయ సుధ పేర్కొన్నారు. మైలవరంలోని మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో వినాయక చవితిని పు రస్కరించుకుని మట్టి వినాయక ప్రతిమలు భక్తుల కు ఉచితంగా పంపిణీకి సిద్ధం చేశారు. కోయ సుధ మాట్లాడుతూ ఈ నెల 18న వినాయక చవితి సందర్భంగా స్థానిక సెంటర్‌లో మట్టి గణపతులు, మొ క్కలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు మూలపాడు విద్యార్థులు

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మూలపాడు జెడ్పీ పాఠశాల విద్యార్థులు నియోజవర్గం స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం డేవిడ్‌రాక్ శుక్రవారం తెలిపారు. మైలవరం లకిరెడ్డి హనిమిరెడ్డి పాఠశాలలో జరిగిన వాలీబాల్ పోటీల్లో అండర్ 17 బాలుర విభాగంలో ముగ్గురు, అండర్ 14 విభాగంలో ఇద్దరు, అండర్ 17 బాలికల విభాగం ఇద్దరు, అండర్ 14లో ముగ్గురు బాలికలు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులను హెచ్‌ఎంతో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

ముగిసిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాలు

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): కేంద్ర ప్రభుత్వం, సమగ్రశిక్ష వారి ఉత్తర్వుల మేరకు ఈ నెల ఒకటి నుంచి 15వ తేదీ వరకు పాఠశాలల్లో నిర్వహించిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణంపై అవగాహన, మొక్కలు నాటడం, మరుగుదొడ్ల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. 15రోజులు కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. హెచ్‌ఎం నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు ఇర్ఫాన్‌పాషా, అనురాధ, కనకదుర్గ, సీఆర్పీ నాగేశ్వరరావు అభినందించారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

విస్సన్నపేట: గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో స్థానిక కనకదుర్గా అమ్మవారి దేవస్థానానికి వెళ్లే సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు ఎంపీపీ పిల్లి మెర్సీవనజాక్షి, సర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు కుటుంబరావు, నాయకులు నాంచారయ్య, పిల్లి రాజేష్, శివ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష

గంపలగూడెం: ఈనెల 18నుంచి జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో గంపలగూడెం మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నాగమల్లేశ్వరరావు, నియోజకవర్గ కన్వీనర్ సంగెపు మైఖేల్, మండల కన్వీనర్ నాగరాజు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలు శ్రేష్టం

వినగడప(గంపలగూడెం): పుట్టిన బిడ్డకు ఆరు నెలల వచ్చేవరకు తల్లిపాలే శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మునిలక్ష్మి తెలిపారు. గంపలగూడెం మండలం వినగడప అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గంపలగూడెం 63వ అంగన్‌వాడీ కేంద్రంలో పట్టణ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పౌష్టికాహారం ప్రయోజనాల గురించి వివరించారు.

పాడి గేదెల కొనుగోలుకు బ్యాంకు రుణం



నెమలిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ పిచ్చిరెడ్డి

నెమలి(గంపలగూడెం): పాడి గేదెల కొనుగోలుకు కేడీసీసీ బ్యాంకు గంపలగూడెంశాఖ ద్వారా రైతాంగానికి తగినంత రు ణ సౌకర్యం అందజేస్తు న్నట్లు ఎంపీడీఓ వై పిచ్చి రెడ్డి తెలిపారు. జగనన్న పాలవెల్లువలో భాగంగా శుక్రవారం గంపలగూడెం మండలంలోని నెమలి, ఉమ్మడదేవరపల్లి, కొణిజెర్ల గ్రా మ సచివాలయాల పరిధిలోని వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు నెమలి గ్రామ సచివాలయం వద్ద అవగాహన సమావేశం నిర్వహించారు. లోన్‌మేళాలో పాడి పశువులు కొనుగోలుకు రూ.లక్ష, పోషణకు రూ.40 వేల రుణం అందజేస్తామన్నారు. కేడీసీసీ బ్యాంకు మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు, పశువైద్యులు సాయికృష్ణ, అభిలాష్, నెమలి, ఉమ్మడదేవరపల్లి సర్పంచ్లు రామకృష్ణ, వీర ప్రసాద్, నెమ లి పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఏపీఎం రాంబాబు పాల్గొన్నారు.

నేటి తరం ఇంజినీర్లకు మోక్షగుండం ఆదర్శం



తిరువూరులో విశ్వేశ్వరయ్య జయంతి



గంపలగూడెంలో విశ్వేశ్వరయ్యకు నివాళి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు

తిరువూరు: ఇంజినీరింగ్‌లో అసాధారణ ప్రతిభ కలిగిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను నేటి తరం ఇంజినీర్లు ఆదర్శంగా తీసుకోవాలని తిరువూరు శ్రీవాహినీ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు అన్నారు. కళాశాలలో శుక్రవారం ఇంజినీర్స్ డే నిర్వహించారు. అంకితభావం, వృత్తి నిబద్ధత కలిగిన వారే ఇంజినీర్లుగా రాణించగలరని ఆయన పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రబాబు ఇంజినీరింగ్ విద్యలో మెలకువలను తెలియజేశారు. కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంటు పోట్రు నాగేశ్వరరావు, అధ్యాపకులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళి

ఇబ్రహీంపట్నం: సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితం నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయమని నిమ్రా కళాశాలల అకడమిక్ డైరెక్టర్ తమ్మినేని నారాయణమూర్తి అన్నారు. ఆయన జయంతిని కళాశాలలో శుక్రవారం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. డెప్యూటీ డైరెక్టర్ గులాం గౌస్, ప్రిన్సిపాల్ అక్బర్‌ఖాన్ పాల్గొన్నారు. కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య విశ్వేశ్వరయ్య విగ్రహానికి విద్యార్థులతో కలసి నివాళులర్పించారు.

పెనుగొలనులో..

పెనుగొలను(గంపలగూడెం): మండలంలోని పెనుగొలనులో శుక్రవారం షిరిడీ సాయిబాబా సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం యలగందుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు రవికుమార్, కుంచం వెంకట్రావమ్మ పాల్గొన్నారు.

గర్వించదగ్గ ఇంజినీర్ మోక్షగుండం

మైలవరం: ప్రపంచం గర్వించదగ్గ ప్రఖ్యాత ఇంజినీర్, తాగు, సాగునీటి ప్రాజక్టులతో నవ భారత్ నిర్మాణానికి అత్యున్నత సేవలు అందించిన మహా మేధావి, భారతరత్న దివంగత మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి పురస్కరించుకుని శుక్రవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువ ఇంజినీర్లు ఆయన మార్గంలో నడవాలన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, ఎలక్యూషన్, వ్రాత పరీక్షలు నిర్వహించి, బహుమతులను ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు అందజేశారు.

చిరస్మరణీయుడు విశ్వేశ్వరయ్య

మైలవరం: చిరస్మరణీయుడు ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, భారత దేశానికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని ఆర్‌అండ్‌బీ డీఈఈఈ ఆర్.అప్పారావు తెలిపారు. మైలవరం ఆర్‌అండ్‌బీ కార్యాలయంలో ఇంజినీర్ విశ్వేశ్వరయ్య జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈఈ శ్రీకాంత్, పర్యవేక్షకులు లక్ష్మీనర్సులు, జి.రఘుపతి, మస్తాన్, కనకారావు, గోపాల్, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఇంజినీరింగ్ విద్య కీలకపాత్ర

నూజివీడు(ఆగిరిపల్లి): దేశాభివృద్ధిలో ఇంజినీరింగ్ విద్య కీలకపాత్ర పోషిస్తోందని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ ఆర్.వెంకట్రావు అన్నారు. కళాశాలలో శుక్రవారం ఇంజినీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, పేపర్ ప్రజెంటేషన్ తదితర వాటిపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్‌ట్రానిక్స్ వైస్ ప్రెసిడెంట్ రామస్వామి, ప్రిన్సిపాల్ సీ నాగభాస్కర్, సివిల్ హెచ్ఓడీ నరేంద్రబాబు, సీఎస్ఈ డీన్ సాంబశివరావు, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

విస్సన్నపేటలో..

విస్సన్నపేట: స్థానిక లయన్స్‌క్లబ్ మల్టీహాల్ నందు లయన్స్‌క్లబ్ ఆఫ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజినీర్స్‌డే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఇంజినీర్లు మేడా శ్రీనివాసరావు, విల్సన్‌బాబులను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు.

ఉత్సవాల ఏర్పాట్లకు అనుమతి తప్పనిసరి

నూజివీడు: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసే పందిళ్లు, మండపాలకు ఉత్సవ నిర్వాహకులు సంబంధిత పోలీస్‌స్టేషన్లో ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నూజివీడు రూరల్ సీఐ ఆర్.అంకబాబు తెలిపారు. వినాయక విగ్రహ ప్రతిష్ఠ పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి నిర్వాహకులు కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్‌స్టేషన్లో తెలియజేయాలని తెలిపారు. ప్రైవేట్ లేదా పంచాయతీకి సంబంధించిన స్థలాల్లో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయదలచిన వారు ముందుగా సదరు ప్రైవేటు స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ అనుమతి తీసుకోవాలన్నారు. వారితో పాటు చుట్టుపక్కల నివసించే వారి సమ్మతి కూడా అవసరమన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని స్పష్టం చేశారు.

చుట్టుపక్కల వారి సమ్మతి కూడా అవసరం

తిరువూరు: వినాయక చవితి పర్వదిన సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు జరిపే వారు పోలీసుశాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భీమరాజు కోరారు. శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చవితి ఉత్సవాల సందర్భంగా పాటించాల్సిన నిబంధనలను గురించి నిర్వాహకులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఉత్సవ కమిటీలో ఐదుగురు లేదా అంతకు మించి సభ్యులుండాలని, తమ గుర్తింపు కార్డుల నకలుతో పోలీసుస్టేషన్లో దరఖాస్తు చేసుకుంటే అనుమతి ఇస్తామన్నారు. ప్రైవేటు స్థలాల్లో, పంచాయతీ, నగరపంచాయతీ స్థలాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయదలచిన వారు విద్యుత్, అగ్నిమాపక శాఖలతో పాటు స్థల యజమాని అనుమతి, చుట్టుపక్కల వారి సమ్మతి పొందాలని తెలిపారు. పూర్తి నిబంధనల కోసం సంబంధిత పోలీసుస్టేషన్లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

వివరాలు తెలియజేయాలి

మైలవరం: ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించే వినాయక చవితి వేడుకల్లో పందిళ్లు, మండపాలు ఏర్పాటు కోసం మైలవరం, జీ.కొండూరు, రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్లకు తగిన సమాచారం తప్పని సరిగా ఇచ్చి అనుమతులు తీసుకోవాలని మైలవరం సీఐ మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండపాల నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో విధిగా తెలియజేయాలని పేర్కొన్నారు.

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



తెల్ల కాగితంలో మోడల్స్ తయారు చేస్తున్న విద్యార్థులు

మైలవరం: విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకుని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని డాక్టర్ సమరం పేర్కొన్నారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సృజనాత్మకత పోటీలు నిర్వహించారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సృజనాత్మకత పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కళాశాలలో బీజెడ్‌సీ ద్వితీయ సంవత్సరం హార్టికల్చర్ విద్యార్థిని ఎం. నవ్య స్వర్ణ పతాకాన్ని డాక్టర్ సమరం చేతులు మీదుగా అందుకుంది. బాల్య చేష్టలు గుర్తు చేసుకుని తెల్ల కాగితంతో పడవలు, గుడిసె, తామర పువ్వులు, నక్షత్రాలు, కెమెరా, దండలు, బ్యాడ్జి, డెకరేషన్ ఐటమ్స్ పదుల సంఖ్యలో తయారు చేశారు. వీటిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ప్రథమ బహుమతిగా బంగారు పతాకం, ప్రశంసాపత్రం నవ్యకు అందజేశారు.

జిల్లా క్రీడాపోటీలకు 310 మంది విద్యార్థులు

ముసునూరు: ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడాపోటీలకు నూజివీడు నియోజకవర్గంలోని 310 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ముసునూరు హైస్కూల్ ఇన్‌చార్జి హెచ్‌ఎం వాణికుమారి, పీడీ మహ్మద్ అలీ తెలిపారు. స్థానిక విలేకరులకు శుక్రవారం ఎంపికైన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. అండర్–14 విభాగంలో 153 మంది, అండర్–17 విభాగంలో 157మంది మొత్తం 310 మంది ఎంపికయ్యారని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పీడీలు హేమ, సుకుమార్, అనూరాధ, నాగమల్లేశ్వరి, వాకా నాగరాజు, సుగుణరావు, అర్జున్ తదితరులు పాల్గొని, పోటీలను నిర్వహించారు.